# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నకిరేకల్‌లో కాంగ్రెస్ నుంచి 100 మంది బీఆర్ఎస్‌లో చేరిక



నకిరేకల్ : ఓగోడు మాజీ సర్పంచ్ దోరెపల్లి యాదగిరికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నకిరేకల్, నవంబర్ 23: బీఆర్ఎస్‌తోనే నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, ఎంపీ బడుగుల లింగయ్యలు అన్నారు. మండలంలోని ఓగోడు గ్రామానికి చెందిన సర్పంచ్ అబ్బగోని విజయలక్ష్మీశ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మాజీ సర్పంచ్ దోరెపల్లి యాదగిరితో పాటు 50 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో సీనియర్ నాయకులు మండల రవీందర్, దోరెపల్లి నర్సయ్య, గౌడ సంఘం మాజీ చైర్మన్ మాద రాములు, మాజీ వార్డు సభ్యులు దేశగోని వెంకన్న, అక్కినపల్లి వెంకటయ్య, చిట్టిపాక సైదులు, యూత్ నాయకుడు కట్ల సిద్ధు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు చెట్లపల్లి అంజయ్య, చిట్టిపాక శ్రీనివాస్, బాషపాక సతీశ్ , కొండకింది సోమిరెడ్డి పాల్గొన్నారు.అలాగే చందుపట్ల గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గోనె సురేందర్, నరేందర్, వద్ది సత్యనారాయణ, టంగుటూరి సాయిలు, వనం యాదయ్య, వద్ది వెంకటేశ్వర్లు, పోలగోని నవీన్, గంగుల మల్లయ్యలు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీవెంకన్న, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు వనం చందర్‌రావు పాల్గొన్నారు.

- నార్కట్‌పల్లి : మండలకేంద్రానికి చెందిన చెందిన చెర్వుగట్టు మాజీ ధర్మకర్త నాంపల్లి శ్రీనివాస్, దాసరి రమేశ్, ఏర్పుల లింగయ్య, జడల మస్తాన్ గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
- కేతేపల్లి : మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు రావుల రాజు ఆధ్వర్యంలో పలువురు గురువారం బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆవుదొడ్డి మల్లయ్య, రావుల రమేష్, టి.రా ములు ఉన్నారు కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కర్ర ప్రభాకర్‌రెడ్డి, గ్రా మ శాఖ అధ్యక్షుడు బయ్య రామచంద్రయ్యయాదవ్, నాయకులు కె.లింగయ్యయాదవ్, జి.రవి, డి.సైదిరెడ్డి, కె.శివయ్య, బయ్య కృష్ణయాదవ్ పాల్గొన్నారు.
- కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన తెలంగాణ జన సమితి రైతు సమన్వయ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మారబోయిన శ్రీధర్‌తో పాటు మరో 50 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలు క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీలో చేరిన వారిలో నలమాద యాదయ్య, భీసం రవి, నలమాద వెంకటేష్, దాసరి వీరయ్య, గంట రామకృష్ణ, జానపాటి సత్యనారాయణ, పనస వెంకటేష్, గద్దపాటి భగవాన్, సలమాద శంక్, షేక్ బిక్కు, ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఈదులూరు ఎంపీటీసీ తవిడబోయిన భవాని, నాయకులు పెద్ది బాలనర్సయ్య, నకిరేకంటి నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.




కట్టంగూర్ : తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్: విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, పక్కన బాధితుడు సురేశ్

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ బరితెగింపు

- నకిరేకల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తపై దాడికి ఖండన
- కత్తులు, కర్రలతో దాడి చేసి అర్ధరాత్రి అరాచకాలు చేస్తారా?
- కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్

నకిరేకల్, నవంబర్ 23 : ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు అనుచరులతో దాడులు చేయిస్తూ బరి తెగిస్తున్నదని షీప్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు అన్నారు. నకిరేకల్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గూడపురి సురేశ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అనుచరులు కత్తులతో దాడిచేయడాన్ని ఖండిస్తూ స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓ వైపు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బెదిరింపులు, మరో వైపు కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం అనుచరుల దాడులు చేస్తూ నకిరేకల్ నియోజకవర్గాన్ని రావణకాష్టంలా మారుస్తున్నారన్నారు. నకిరేకల్ పట్టణంలో అర్ధరాత్రి కత్తులతో, కర్రలతో కాంగ్రెస్ గుండాలు అరాచకాలు చేస్తున్నారని విమర్శించారు. నకిరేకల్ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన గూడపురి సురేశ్, ఆయన భార్య స్వప్నను వీరేశం అనుచరులు బెదిరించి దాడి చేయడం దురదృష్టకరమన్నారు. ఇటీవల ప్రచారంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి తాము గెలిచిన తర్వాత రామన్నపేట నుంచి కేతేపల్లి వరకు బీఆర్ఎస్ కార్యకర్తలను ఒక్కొక్కరిని తొక్కుకుంటూ పోతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, మరో వైపు కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం నకిరేకల్ పట్టణంలో అన్నదమ్ముల మధ్య గొడవలు పెట్టి ఈ రకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. నకిరేకల్‌లో ఏం జరుగుతుందో ప్రజలు ఆలోచన చేయాలని, వ్యక్తిగత దాడులు, మహిళలపై దాడులు చేస్తురన్నారు ఆందోళన వ్యక్తం చేశారు. గొడవలు కావాల్నా? అభివృద్ధి కావాల్నా? మనుషులను చంపుతామని బెదిరించే నాయకులు కావాల్నా? ఆలోచన చేయాలని కోరారు. మారణాయుధాలతో బజార్లలో రాత్రిపూట 12 గంటల ప్రాంతంలో తిరుగుతూ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను చంపుతామని కాంగ్రెస్ గూండాలు తిరుగుతున్నారని ఆరోపించారు. సురేశ్‌ను అప్రమత్తం చేయకపోతే చంపేశవారని, ఇకనైనా ఇలాంటి పనులు మానుకోవాలన్నారు. ని త్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గాన్ని ప్రశాంత వాతావరణంలో ఉండేలా చేస్తున్న చిరుమర్తి లిం గయ్య కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి కృష్ణమూర్తి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ యాదగిరి, లింగారెడ్డి పాల్గొన్నారు.



శాలిగౌరారం: ఆకారంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీటీసీ చంద్రకళ

## ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలి

శాలిగౌరారం, నవంబర్ 23: తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శాలిగౌరారం పంచాయతీ పరిధిలోని పావురాలగూడెంలో బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్ట హరిత, ఎంపీటీసీ జోగు సైదమ్మ, నాయకులు చామల మహేందర్‌రెడ్డి, గుజిలాల్ శేఖర్‌బాబు, కల్లూరి నాగరాజుగౌడ్, మద్ది వెంకట్‌రెడ్డి, వార్డుల సభ్యులు రాపాక సరితారాజు పాల్గొన్నారు.

### ఆకారంలో 6 కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి..

శాలిగౌరారం : మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన ఆరు కాంగ్రెస్ కుటుంబాలు గురువారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, ఎంపీటీసీ చంద్రకళాదశరథ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారంతా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, అక్కెనపల్లి లింగయ్య, లోకాని వెంకటయ్య, దార అశోక్, సైదులు, ఐతగోని హరీశ్, పాడిచేటి గోపి, నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- చిరుమర్తి మనోజ్

రామన్నపేట, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన తనయుడు చిరుమర్తి మనోజ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిరంగా రాష్ట్రం, నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, తెలంగాణ ఉద్యమనాయకులు బందెల రాములు, ముక్కాంముల దుర్గయ్య, ఎస్కే చాంద్, సాల్వేరు అశోక్, పట్టణ అధ్యక్షకార్యదర్శులు పోతరాజు సాయికుమార్, జాడ సంతోష్, రామిని లక్ష్మణ్, బడుగు రఘు, బొడ్డు అల్లయ్య పాల్గొన్నారు.



రామన్నపేటలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తనయుడు మనోజ్, బీఆర్ఎస్ నాయకులు

## వేముల వీరేశం నుంచి రక్షణ కల్పించాలి

- బాధితుడు సురేశ్



విలేకరులతో మాట్లాడుతున్న గూడపూరి సురేశ్, స్వప్న

నకిరేకల్, నవంబర్ 23 : తమకు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం నుంచి ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలని నకిరేకల్‌లో కత్తుల దాడిలో గాయపడిన గూడపూరి సురేశ్, భార్య స్వప్న కోరారు. నకిరేకల్‌లో గురువారం విలేకరుల ఎదుట వాళ్లు ఇలా ఆవేదన వ్యక్తంచేశారు. 'మేం నకిరేకల్ 17వ వార్డులో నివాసముంటున్నాం. నా భర్తకు ఇద్దరు అన్నదమ్ములు. మాకు వివాహమై ఆరేండ్లు అవుతుంది. ఇప్పటి వరకు మా కుటుంబంలో ఎలాంటి పంచాయితీలు లేవు. మాకు బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి కల్యాణలక్ష్మి పథకం కింద ఆరేండ్ల క్రితం రూ. 51 వేలు వచ్చాయి. మాకు ఇద్దరు ఆడబిడ్డలు పుడితే ప్రభుత్వం నుంచి ఒక్కొక్కరికి రూ.13వేల చొప్పున రూ.26వేలు వచ్చాయి. చిన్న బిడ్డ పుట్టినప్పుడు కేసీఆర్ కిట్ తీసుకున్నాం. నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న అభివృద్ధిని చూస్తున్నాం. దాంతో అభిమానంతో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకే ఓటు వేయాలని నిర్ణయించుకుని, ఆ పార్టీలో తిరుగుతున్నాం. అయితే మా ఇంట్లో ఉన్న ఇద్దరు బావలు కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం దగ్గర పనిచేస్తున్నారు. ప్రేమ వివాహం చేసుకున్న మాకు ఎలాంటి సపోర్ట్ లేదని, ఏం చేసినా అడిగే వారు లేరని మా బావలిద్దరూ కాంగ్రెస్‌లో తిరుగాలని ఒత్తిడి చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో తిరుగొద్దని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నీ వార్డులో నీ తమ్ముడితోనే కాంగ్రెస్‌కు ఓటు వేయించలేనోడివి.. ప్రజలతో ఎలా వేయిస్తావని మా బావలను వీరేశం రెచ్చగొట్టాడు. దాంతో మా బావలు మమ్మల్ని కొన్ని రోజులుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వస్తే కాంగ్రెస్‌లోకి రండి లేకపోతే ఇంట్లో నుంచి వెళ్లిపోండని ఇబ్బందులు పెడుతున్నారు. బుధవారం ఇంట్లో ఉన్న సమయంలో సురేశ్‌ను పెద్ద బావ పట్టుకుంటే చిన్నబావ కత్తితో దాడి చేశాడు. మా మాట విని కాంగ్రెస్‌లోకి వస్తేనే మీరు బతికి ఉంటారు.. లేకపోతే చంపేస్తాం అని బెదిరించారు. వేముల వీరేశం, మా బావల రౌడీ రాజకీయాల నుంచి మాకు ప్రాణభయం ఉంది. మమల్ని రక్షించాలి' అని సురేశ్ దంపతులు కోరారు.